కాంగ్రెస్‌ది 'జోక్' క్యాలెండర్

- నిరుద్యోగులను మోసం చేయడం సిగ్గుచేటు
- నోటిఫికేషన్లు లేకుండా 60వేల ఉద్యోగాల భర్తీ ఎలా..?
- మంత్రి శ్రీధర్‌బాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కురువ పల్లయ్య

అయిజ, అక్టోబర్ 7 : కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరిట నిరు ద్యోగులను మోసం చేసి జోక్ క్యాలెండర్‌గా మార్చిందని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కురువ పల్లయ్య మండిపడ్డారు. ఎన్నికల వేళ ఉద్యోగాలిస్తామని చెప్పి గద్దె నెక్కి.. పది నెలలుగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరు ద్యోగులను మోసం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అయిజ పట్టణంలోని ఆయన స్వగృహంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని నియోజకవర్గ పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించ డం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా వేయకుండా ఉద్యోగాల భర్తీ ఎలా సాధ్యమని.., అసత్యాలు చెప్పిన మం త్రి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆ ర్ హయాంలో పరీక్షలు నిర్వహించగా.. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిలిచిపోయిన వాటిని ఇప్పుడు భర్తీ చేసి తామే ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నేటికీ విద్యాశాఖకు మంత్రిని నియమించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఐఐఎం, ఐఐటీ, ఐఐఎస్ఈఆర్, ఐఐఐటీ, ఎన్ఐడీ, మెడికల్ కళాశాలలు, నవోదయ విద్యాలయాలను తీసుకురావడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి అనేక కంపెనీలను తీసుకొచ్చి 30 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు రమేశ్‌బాబు, కేశన్న, రాజు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య


సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న బాధితులతో ఎమ్మెల్యే విజయుడు

కార్యకర్తలకు అండగా ఉంటాం

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి, అక్టోబర్ 7 : బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. మండలంలోని మారమునగాల గ్రామానికి చెందిన షేక్ వ న్నూరు బాషా మృతిచెందగా పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును సోమవారం మృతుడి భార్య షేక్ శాలిబీకి అందజేశారు. అలాగే అలంపూర్ చౌరస్తాలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా 60లక్షల సభ్యత్వాలు ఉన్నాయన్నారు. అయిజ, వడ్డేపల్లి, రాజోళి, ఇటిక్యాల, మానవపాడు, ఉండవెల్లి, అలంపూర్ మండలాలకు చెందిన 70మంది బాధితులకు రూ.19,76,500 చెక్కుల విలువ చేసే సీఎమ్మార్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

పెబ్బేరు మండలం తోమాలపల్లెలో పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, అక్టోబర్ 7 : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సోమవారం మండలంలోని తోమాలపల్లెలో పలువురిని పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కొత్తకాపు మహేశ్వరరెడ్డి, రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గుడిసె మశమ్మ కుటుం బాలను కలుసు కొని మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు పెద్దింటి వెంకటేశ్, మొగులయ్య, ధర్మారెడ్డి, ఆనంద్, భర తెడ్డి, లాలుయాదవ్ పాల్గొన్నారు.

మాజీ మంత్రికి ఘన స్వాగతం

వనపర్తి టౌన్,అక్టోబర్ 7 : విదేశీ పర్యటనను ముగించు కొని స్వదేశానికి వచ్చిన మాజీ మంత్రికి బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఘన స్వాగతం పలికారు. ఇటీవల మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో పర్యటించి స్వదేశానికి చేరుకున్న క్రమంలో పూలబొకేలు, శాలువాలతో బీఆర్ఎస్ శ్రేణులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయా దేశాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ విశిష్టతను బతుకమ్మ నేప థ్యాన్ని చాటి చెప్పారన్నారు. సన్మానించిన వారిలో పట్టణ అధ్య క్షుడు రమే శౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ప్రజా ప్రతినిధులు పద్మా వెంకటేశ్, రఘుపతి రెడ్డి , కౌన్సిలర్ కంచెరవి, ధర్మానాయక్, జోహెబ్ హుస్సేన్, రాము, హేమంత్, రామస్వామి, శ్రీను ఉన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఏసు

గట్టు, అక్టోబర్ 7: ఎస్సీ ఉపకులాల వర్గీకరణను సుప్రీంకోర్టు ఆమోదించినా సీఎం రేవంత్‌రెడ్డి డీఎస్సీ పోస్టుల్లో మాదిగ ఉప కులాల అభ్యర్థులను మోసం చేశాడని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలి ఏసన్న ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశాన్ని మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసన్న మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తీరుకు నిరసనగా ఈనెల 9న కలెక్టరేట్ ముట్టిడిని పిలుపునిచ్చారని, దీనికి ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దఎత్తున హాజరై విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామేల్, నాయకులు బండారి తూం డేవిడ్ , ముక్కెరన్న, నర్సింహులు, శేఖర్, భీమన్న సంతోష్, కునేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జమ్ములమ్మ ఆలయం వద్ద సీసీరోడ్డు పనులకు పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

అమరచింత, అక్టోబర్ 7: పట్టణ శివారులో వెలిసిన జముల మ్మ ఆలయం వద్ద రూ. 15లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు పనుల ను మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ సోమవారం పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతేడాది మక్తల్ ఎమ్మెల్యేగా ఉన్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జముల మ్మ ఆలయం నుంచి 200మీటర్ల దూరం వరకు భక్తుల సౌకర్యం కోసం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు రూ.15లక్షలు నిధులు విడుదల చేశారని తెలిపారు. అందులో భాగంగానే ఆలయం ముందు నుంచి సీసీరోడ్డు పనులను ప్రారంభించామని తెలిపా రు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ మా జీ చైర్మన్ రాజు, మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లేని న్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, రవి, కాంగ్రెస్ నాయకులు మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

డీసీసీబీ నూతన బ్రాంచ్ ప్రారంభం

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 7 : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సహకార బ్యాంక్‌ను సోమవారం డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని రైతులు ఈ బ్యాంక్ సేవలను విని యోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రంగారెడ్డి, సీఈవో పురు షోత్తంరావు, ఏజీఎంలు రమేశ్, శ్రీనివాస్, మేనేజర్ రాధాబాయి, నాయకులు రవి, శ్రీను, హనుమంతు రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

డీసీసీబీ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

బొలేరో బోల్తా : ఇద్దరు మృతి

జమ్మన (ఫైల్)

జ్ఞానవంతుడు (ఫైల్)

వడ్డేపల్లి, అక్టోబర్ 7 : బొలేరో బోల్తా పడి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన కర్నూల్ జిల్లా ఆర్. కొంతలపాడు వద్ద చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు.. వడ్డేపల్లి మండలంలోని తిమ్మాజిపల్లె గ్రామానికి చెందిన ఏడుగురు కూలీలు పత్తి కొనుగోలు చేసేందుకు కర్నూల్‌కు వెళ్లారు. పత్తి కొనుగోలు చేసి బొలేరోలో వస్తుండగా.. మార్గమధ్యంలో ఆర్.కొంతలపాడు వద్ద బోల్తా పడింది. దీంతో కుర్వ జ్ఞానవంతుడు (26), జమ్మన్న(40) అక్కడికక్కడే మృతి చెందారు. పరశురాముడు, శ్రీకాంత్, సురేశ్ గాయపడ్డారు. దీంతో తిమ్మాజిపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి.

టిప్పర్ బోల్తా : తప్పిన ప్రమాదం

అయిజ రూరల్, అక్టోబర్ 7 : కంకర టిప్పర్ బోల్తా పడిన ఘటన మండలంలోని వెంకటాపురం గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. వెంకటాపురం శివారులో జరుగుతున్న భార తీమాల రోడ్డు పనుల వద్ద కంకర టిప్పర్ బోల్తా పడింది. అయితే, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి డోర్ తెరుచుకొని ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఆ సమయంలో కూలీలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

గోపాల్‌పేట, అక్టోబర్ 7 : వ్యక్తి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు..మండల కేంద్రానికి చెందిన మండ్ల తిరుపతయ్య వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. సోమవారం మధ్యాహ్నం పొలం వద్ద మోటరు బంద్ చేసి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. పొద్దు పోయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అంతటా వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో అతడి భార్య రామేశ్వరమ్మ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మిసింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కేటీదొడ్డి, అక్టోబర్ 7 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాసులు సూచించారు. మండలంలోని నందిన్నెలో ఆయన యువకులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు వాడే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. స్మార్ట్ ఫోన్లకు నేరగాళ్లు ఓటీపీ పంపించి దానిని తెలుసు కొని డబ్బులు కాజేసే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్ గేమ్‌లు తదితరుల వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది రజినిబాబు, శ్రీను ఉన్నారు.

సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

- డీఆర్‌డీవో నర్సింగ్‌రావు

గద్వాల రూరల్, అక్టోబర్ 7 : జిల్లా ప్రభుత్వ దవాఖానలో ప్రతి మంగళ, బుధ, శుక్రవారాల్లో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నారని, అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో నర్సింగ్‌రావు అన్నారు. సదరం క్యాంపు అక్టోబర్ నెల మొత్తం నిర్వహిస్తున్నందున, అర్హత గల దివ్యాంగులు ముందే మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకొని నిర్ణయించిన తేదీల ప్రకారం ప్రభుత్వ దవాఖానలో హాజరు కావాలన్నారు. హాజరైన వారికి అదేరోజు సదరం సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. సదరం క్యాంపులు ఈనెల 15, 22, 29 తేదీల్లో శారీరక , కంటి వికలత్వం గల వారికి , అలాగే 9, 16, 23, 30 తేదీల్లో శారీరక వికలత్వం ఉన్న వారికి, 10, 17, 24 తేదీల్లో శారీరక, మానసిక వికలత్వం చెవిటి, మూగ వారికి , అలాగే 11, 18, 25 తేదీల్లో చెవిటి, మూగ వికలత్వం ఉన్న వారికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ నెలకు సంబం ధించిన సదరం సర్టిఫికెట్ రెన్యువల్ కోసం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ముగిసిన ఇంటర్‌స్క్వాడ్ స్పోర్ట్స్‌మీట్

బహుమతులు అందుకున్న విజేతలతో కమాండెంట్ సాంబయ్య

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 7 : మండలంలోని పదో పటాలంలో వారం రోజులుగా కొనసాగుతున్న ఇంటర్‌స్క్వాడ్ స్పోర్ట్స్‌మీట్ సోమవారం రాత్రి ముగిసింది. చివరిరోజు 100 మీ. టగ్ ఆఫ్‌వార్ ఫైనల్స్ నిర్వహించి.. గెలుపొందిన క్రీడాకారులకు కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, రాజారావు, గోపాల్, వెంకటేశ్వర్లు, రాజు, సయ్యద్ పాషా, సుదీర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

- కలెక్టర్ సంతోష్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

గద్వాల, అక్టోబర్ 7 : ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సంతోష్ ఆదే శించారు. కలెక్ట రేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 35మంది బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయాశాఖల అధికారులు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలన్నారు. పరిష్కారం అయిన సమస్యలను వెంటనే లబ్ధిదారులకు సమాచారం తెలియజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు.

ప్రతి ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలి : ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, అక్టోబర్ 7 : శాంతి భద్రతలకు సంబంధించిన పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 7 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారుల నుంచి వినతులను నేరుగా ఎస్పీ స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే గతంలో ఫిర్యాదుదారుల సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆరా తీశారు. ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని, విచారణ చేసి తగు చర్యలు తీసుకొని, నివేదికను అంద జేయాలని సూచించారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

వనపర్తి ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

వనపర్తిటౌన్, అక్టోబర్ 7 : ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్‌తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అత్య ధికంగా రెవెన్యూ దర ఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 70ఫిర్యాదులు వచ్చాయన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించడం కోసం ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు ధరించి రావాలని అధికారులకు సూచించారు.

పోలీస్ ప్రజావాణికి 17 ఫిర్యాదులు

వనపర్తి టౌన్,అక్టోబర్ 7 : ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 17 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదులను సంబం ధిత అధికారులతో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశించారు. మొత్తం 17ఫిర్యాదుల్లో 9 భూతాగాదాలు, ఒకటి కుటుంబ తగాదా, 7 పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఎస్పీ చెప్పారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

గద్వాల జిల్లా కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, మహిళలు, యువతులు

అయిజలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

ఉత్సాహంగా..

ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి హాజరై బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి జ్యోతి కోలాటం, బొడ్డెమ్మలు వేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మహేశ్వరీసుధాకర్, మాజీ జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్ రెడ్డి, మహిళలు రాధ పాల్గొన్నారు.

అయిజ పట్టణంలో..

అయిజ, అక్టోబర్ 7 : పట్టణంలోని కాళికాదేవి ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. రంగు రంగుల పూలను ఒక్కటిగా చేర్చి చిన్నారులు బతుకమ్మల ఆడారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల, అక్టోబర్ 7 : తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాల పండుగైన బతుకమ్మ పండుగను సోమవారం జిల్లా కేంద్రంలోని స్మృతి వనంలో ఆడపడుచులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో మహిళలు, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వేకువ జాము నుంచే అమ్మవారికి అర్చన లు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మండపాలు, ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకొని పూజలు, కుంకుమార్చనలు చేశారు. నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ నవరాత్రి ఉత్సవాల్లో పార్వతీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బీచుపల్లి క్షేత్రంలోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అమ్మవారు గాయత్రీదేవీగా దర్శనమిచ్చారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలు వుదీరిన మంచాలమ్మ శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

– నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, అక్టోబర్ 7

గద్వాలలో పార్వతీ దేవీ అలంకరణలో జములమ్మ

బీచుపల్లి క్షేత్రంలో గాయత్రీదేవీగా దర్శనమిస్తున్న అమ్మవారు

మంత్రాలయంలో సౌభాగ్యలక్ష్మి అలంకరణలో మంచాలమ్మ

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు బండారి సునంద్

ఇంకెప్పుడు రైతు భరోసా?

గట్టు, అక్టోబర్ 7 : రైతుభరోసాను ఇంకెప్పుడు వేస్తారని బీఆర్ఎస్ నాయకుడు బండారి సునంద్ ప్రశ్నించారు. మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలకు నమ్మకమే లేకుండా పోయిందన్నారు. రుణమాఫీ కొంత మంది రైతులకు మాత్రమే చేసి చేతులు దులుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతుభరోసాను వీలైనంత త్వరగా వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాబు, ప్రవీణ్, మోహన్ పాల్గొన్నారు.

పేదలకు వరం 'సీఎం సహాయనిధి'

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 7 : పేదలకు వరం సీఎం సహాయనిధి పథకమని, దానిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్దకల్ మండలం దాసర్‌పల్లి, మల్లెందొడ్డి గ్రామాలకు చెందిన రవిప్రకా శెడ్డి, ప్రవళికకు సీఎం సహాయనిధి మంజూరైన రూ.29వేలు, రూ.5వేల విలువ గల చెక్కులను సోమవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, రామకృష్ణనాయుడు, వెంకటేశ్వరరెడ్డి, భర తెడ్డి పాల్గొన్నారు.

జీపీ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలి

గద్వాల, అక్టోబర్ 7 : మల్దకల్ గ్రామపంచాయతీకి సంబం ధించిన రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరి ధిలోని సర్వే నెంబర్ 98/బీలో రెండు ఎకరాల స్థలం ఉందని దానిపై కొన్నేండ్లుగా కోర్టు కేసు నడుస్తుందన్నారు. అయితే ప్రస్తుతం కొందరు పంచాయతీ నిధులు కాకుండా సొంత డబ్బులు వెచ్చించి పంచాయతీ స్థలంలో గ్రామం కోసం అంటూ దుకాణాలు కట్టి కబ్జాచేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ స్థలం మాది అని కొందరు కోర్టుకు వెళ్తే ఇప్పుడు కొందరు నాయకులు ఏకంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. దీనిపై కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు సమగ్ర విచారణ చేసి స్థలాన్ని కాపాడాలని కోరారు. ఒక వేళ ఎవరైనా కబ్జాలకు ప్రయత్నించినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేశారు.

తాగునీటి సహాయకులకు శిక్షణ

వడ్డేపల్లి, అక్టోబర్ 7 : మున్సిపాలిటీ కేంద్రమైన శాంతి నగర్‌లో సోమవారం ఎంపీడీవో రామకృష్ణ, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ తాగునీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతిపంపులు, ఎలక్ట్రిక్ మోటర్లు, పైపు లైన్ల మరమ్మతులు, నీటి నాణ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాజోళి ఎంపీడీవో ఖాజా, ఈఈ పరమేశ్వరి, ఏఈఈ మల్లేశ్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

సబ్సిడీ కోసం దరఖాస్తుల స్వీకరణ

పాన్‌గల్, అక్టోబర్ 7: మామిడి క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ప్రభుత్వ సబ్సిడీ కోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు హార్టీకల్చర్ మండల ఇన్‌చార్జి కృష్ణయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. మామిడితోటలకు ఎరువులు, మందులు తదితర వాటికి సబ్సిడీపై అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తుతోపాటు పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, ఆధార్, బ్యాంక్ జిరాక్స్, ఫొటోను జత చేయాలని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల పెన్నిధి శంకరన్

ఎస్.ఆర్.శంకరన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగ ప్రజా సంఘాల నేతలు

వనపర్తిటౌన్, అక్టోబర్ 7 : దేశంలో సంక్షేమ పథకాల పెన్నిధి ఎస్.ఆర్.శంకరన్ అని ఉద్యోగ ప్రజా సంఘాల నేతలు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజావైద్యశాల వద్ద ఉన్న పార్కులో ఆయన విగ్రహానికి వర్ధంతి సందర్భంగా సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ప్రజా సంఘాల జేఏసీ నాయకుడు రాజారాంప్రకాశ్, డాక్టర్ మురళిధర్ మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఐఏఎస్ అధికారి అని, భూసంస్కరణలు తెచ్చి పేదల పక్షాన నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో నాయ కులు నర్సింహశర్మ, గంధం నాగరాజు, మండల దేవన్న నాయుడు, భూరోజరిగిరి రాజాచారి, న్